పీఎంశ్రీ నిధులతో పాఠశాలలు అభివృద్ధి

కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 14 : పీఎం శ్రీ నిధుల సద్వినియోగంతో పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాధికారులకు సూచించారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పీఎం శ్రీ పథకం కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి విడుదలైన మొదటి విడత నిధులపై జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మొదటి విడత నిధులను త్వరగా వినియోగించి, ఎంపికైన పాఠశాలల్లో వారం రోజుల వ్యవధిలో అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవసరమైన మౌలిక వసతులు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీలు, ల్యాబ్‌లు, క్రీడాసౌకర్యాలు, తాగునీటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి పీఎం శ్రీ నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పీఎంశ్రీ పథకానికి ఎంపికైన 27 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, గార్డెనింగ్, విద్యుత్‌శక్తి సౌకర్యం, లైబ్రరీ, పరిసరాల పరిశుభ్రత, అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని, వీటి అభివృద్ధికి మొత్తం రూ.3.89 కోట్లు విడుదల అయ్యాయని, ఈ నిధులను పూర్తిగా వినియోగించి, పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఎంపికైన పాఠశాలల్లో అభివృద్ధి పనులను ప్రారంభించి నిధులను వెంటనే ఖర్చు చేసేలా చర్యలు చేపట్టాలని డీఈవో రమేశ్‌కుమార్‌ను ఆదేశించారు. అభివృద్ధి పనులకు వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో సమర్పించాలన్నారు. ఈ నిధులతో అభివృద్ధి విషయంలో ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో డీఈవో రమేశ్‌కుమార్, సమగ్ర శిక్ష అభియాన్ గణాంకాధికారి మధుసూదన్‌రెడ్డి, సమగ్రశిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ నూరొద్దీన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సంతోష్

పునరావాసాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దాలి

జిల్లాలోని వటువర్లపల్లి గ్రామ పునరావాసాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు సూచించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు కోర్ ఏరియా నుంచి వటువర్లపల్లి గ్రామం తరలింపుపై కలెక్టర్ అధ్యక్షతన ఫారెస్టు జిల్లా అధికారి రోహిత్‌తో కలిసి జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశాన్ని వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. నల్లమలలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వు ప్రాంతాల్లోని వటువర్లపల్లి గ్రామ తరలింపు ప్రక్రియకు ఎలాంటి ఒత్తిడి లేకుండా గ్రామసభలో తీర్మానించి, సుముఖతం వ్యక్తం చేసిన 671 కుటుంబాల పునరావాసాన్ని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు జిల్లా స్థాయి సమావేశంలో ప్రజలు స్వచ్ఛందంగా తమ సమ్మతిని తెలియజేశారన్నారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వటువర్లపల్లిలో 671 కుటుంబాలను గుర్తించగా, అందులో 311 కుటుంబాలు రూ.15 లక్షల పరిహారం తీసుకోనున్నట్లు గ్రామసభలో వెల్లడించారని, మిగిలిన 360 కుటుంబాలకు బాకారం సమీపంలోని ఒక్కో కుటుంబానికి 220 గజాల ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయింపుతోపాటు వ్యవసాయ జీవనోపాధికి ప్రతి కుటుంబానికి 2 ఎకరాల వ్యవసాయ భూమిని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటి స్థలంకోసం కేటాయించిన ప్రాంత అభివృద్ధికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పునరావాసం కోసం కేటాయించిన ప్రాంతంలో సీసీ రోడ్డునిర్మాణం, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీ భవనం నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అడవిలో ప్రజల సంచారాన్ని తగ్గించేందుకు టైగర్ రిజర్వు ప్రాంతానికి ముప్పుగా మారకుండా పునరావాసం చేపట్టినట్లు, రక్షిత అటవీ ప్రాంతాలు, పులుల ఆవాసాలను మరింత అభివృద్ధి చేయాలన్నారు.

అడవుల్లో జన సంచారం, పెంపుడు జంతువుల ద్వారా తలెత్తే సమస్యలను తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. వటువర్లపల్లి గ్రామంలోని రెవెన్యూ భూమిని, ఆస్తుల వివరాలను లెక్కించాలని అధికారులను ఆదేశించారు. వటువర్లపల్లి పునరావాసం కోసం 773 దరఖాస్తులు వచ్చాయని, వివిధ కారణాలతో 102 కుటుంబాలను అనర్హులుగా గుర్తించినట్లు, 671 కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు, 311 కుటుంబాలు రూ.15 లక్షల పరిహారం తీసుకోవాలని నిర్ణయించగా, మిగిలిన 360 కుటుంబాలకు బాచారం సమీపంలో అటవీ భూమిని పునరావాసం కోసం సిద్ధం చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

డబుల్‌బెడ్రూం ఇండ్లను పేదలకు పంచాలి


డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 14 : జిల్లా కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లను పేదలకు పంచాలని సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం డబుల్‌బెడ్రూం ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కందికొండ గీత మాట్లాడుతూ.. పదేండ్ల క్రితం నిర్మించిన డబుల్‌బెడ్రూం ఇండ్లను పేదలకు పంచకుండా వదిలేయడం వల్ల రూ.లక్షల కోట్లతో కట్టి నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని ఆమె ఈ సందర్భంగా అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన డబుల్‌బెడ్రూం ఇళ్లు కేవలం దిష్టిబొమ్మల్లాగ తయారయ్యాయని పేరుకుమాత్రం డబుల్‌బెడ్రూం ఇండ్లని చెప్పుకోవడం తప్పితే వాటి వల్ల ఏమి ఉపయోగం లేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శ్రద్ధ తీసుకుని పట్టణంలో అధ్వానస్థితిలో పెచ్చులూడిపోతున్న అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగ మారిన డబుల్‌బెడ్రూం ఇండ్లను వెంటనే పేదలకు పంచాలని లేదంటే సీపీఎం ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామన్నారు. ఆమె ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, గుంపల్లి అశోక్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు కేతేపల్లి సత్యనారాయణ, వెంకటేశ్, కుర్మయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.

బహిరంగసభను విజయవంతం చేద్దాం

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 14 : జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్న 'సగర శంఖారావం' బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ పిలుపునిచ్చారు. తూడుకుర్తి, వడ్డేమాన్, సల్కర్‌పేట, శాయిన్‌పల్లి, గంగారం, పాలపల్లి, బిజినేపల్లి, ఖానాపూర్ తదితర గ్రామాల్లో జిల్లాధ్యక్షుడు గట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యటన చేశారు. బహిరంగ సభపై చైతన్యపరుస్తూ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమాలల్లో రాష్ట్ర ముఖ్య సలహదారుడు ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా ఇంచార్జి ఆంజనేయులు, రాష్ట్ర మహిళాసంఘం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా గౌరవాధ్యక్షుడు అల్లం రాముడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చీర్ల విష్ణు, నియోజకవర్గం ఇంచార్జి చంద్రనారాయణ, జిల్లాఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గట్టయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

వంగడాలతో మొక్కజొన్న పంట అధిక దిగుబడి

పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలుల

బిజినేపల్లి, ఫిబ్రవరి 14 : రైతులు మొక్కజొన్న సాగులో అధిక దిగుబడిని ఇచ్చే వంగడాలను సాగు చేసుకోవాలని ప్రధాన శాస్త్రవేత్త సుజాల అన్నారు. మండలంలోని ఖానాపూర్ గ్రామంలో శుక్రవారం మొక్కజొన్న పరిశోధనసంస్థ రాజేంద్రనగర్ నూతన మొక్కజొన్న రకం ప్రథమశ్రేణి ప్రదర్శనను క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సరైన సమయంలో యాజమాన్య పద్ధతులను పాటించి అధికలాభాలు పొందాలన్నారు. పంటల్లో మేలైన పద్ధతులను రైతులకు వివరించారు. మొక్కజొన్న మంచి దిగుబడిని ఇచ్చే పంట అన్నారు. ఇందులో ఎరువుల యాజమాన్యం ముఖ్యమైందని, పంటమార్పిడి పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు మల్లయ్య, వాణిశ్రీ, రాజశేఖర్ ఉన్నారు.

విద్యార్థినిని మందలించారని ఆగ్రహం

పలు సంఘాలతో మాట్లాడుతున్న పాఠశాల ప్రిన్సిపాల్

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 14 : అచ్చంపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థి మంచినీటి ట్యాంకులో ఉమ్మివేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో శుక్రవారం పలు సంఘాల నాయకులు పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి యాజమాన్యాన్ని నిలదీశారు. ఈ విషయముపై పాఠశాల ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా ఉమ్మివేసిన విద్యార్థిని అతని తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి విద్యార్థిని మందలించడం జరిగిందని తెలిపారు.

ఇలాంటివి మున్ముందు పునరావృతం కాకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించినట్లు తెలిపారు.

రోడ్లుంటేనే గ్రామాలు అభివృద్ధి

బీటీకోసం శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

తాడూరు, ఫిబ్రవరి 14 : గ్రామాల్లో రోడ్లుంటేనే అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం యాదిరెడ్డిపల్లి నుంచి గుంతకోడూరు మట్టి రోడ్డు బీటీరోడ్డుగా మార్చేందుకు రూ.2 కోట్లు 90లక్షలు మంజూరయ్యాయి. అదే విధంగా ఐతోల్ నుంచి తుమ్మలసూగురు వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీగా మార్చేందుకు రూ.2కోట్ల60లక్షల మంజూరయ్యాయి. శుక్రవారం బీటీ రహదారి నిర్మాణానికి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఐతోల్ 8 మెగావాట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు పూజ చేశారు. కార్యక్రమంలో డీఈ గోవిందు, ఏఈ శివకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతురావు, కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

తరగతి గది ప్రారంభం ..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 14 : మండలంలోని నేరళ్ళపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.53 లక్షలతో నిర్మించిన అదనపు గదులను శుక్రవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ రమణారావు, వెంకట్రామిరెడ్డి, మాధవ్ ఉన్నారు.

పాఠశాలలో నాగుపాము కలకలం

బల్మూర్,ఫిబ్రవరి 14 : మండలంలోని తుమ్మన్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన సమయంలో నాగుపాము కలకలం సృష్టించింది. విద్యార్థులు భోజనం చేస్తుండగా గ్రౌండ్‌లో నుంచి నాగుపాము సంచరించింది. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే స్నేక్ క్యాచర్ సుమన్‌కు సమాచారం అందించడంతో అక్కడకి చేరుకొని నాగుపామును చాకచక్యంగా పట్టుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అపాయం జరగపోవడంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం హెచ్ఎం గజేంద్రశ్రీనివాస్ సుమన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

చెంచు యువకుడిపై దాడి

దవాఖానలో చికిత్స పొందుతున్న చెంచు యువకుడు

అమ్రాబాద్, ఫిబ్రవరి 14 : గేదెలు కాస్తూ జీవనం సాగిస్తున్న చెంచు యువకుడిపై దాడి చేసిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నది. వీటీడీఏ అధ్యక్షుడు దాసరి రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మన్ననూర్‌కు చెందిన సాయికుమార్ అనే చెంచు యవకుడు గ్రామ శివారులోని వ్యవసాయ పొలం దగ్గర గేదెలు కాస్తూ ఉన్నాడని, గడ్డి మేసే గేదెలు అదే గ్రామానికి చెందిన హతీరాం పొలంలో పడ్డాయని ఆయన అతని అనుచరులు దాదాపు 20 మంది చెంచు యువకుడిపై దాడి చేశారని తెలిపారు. చెంచు యువకుడు వారి నుంచి తప్పించుకొని దాదాపు నాలుగు కిలోమీటర్లు దూరం పరిగెత్తిన వారు వదలకుండా దాడి చేశారని తెలిపారు. యువకుడికి అమ్రాబాద్ సివిల్ దవాఖానలో వైద్యచికిత్సలు అందించినట్లు ఆయన తెలిపారు. దాడి చేసిన అతడిపై కఠినచర్యలు తీసుకోవాలని వీటీడీఏ సభ్యులు శంకరయ్య తదితరులు ఐటీడీఏ అధికారులను కోరారు.

11 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం

కొల్లాపూర్‌రూరల్, ఫిబ్రవరి 14: మండలంలోని సోమశిలలో మూడు రోజులుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్‌జిల్లా ఆదివాసీ గిరిజన శిక్షణకు ఎంపీ మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. ఆదివాసీ గిరిజన కాంగ్రెస్ నాయకులకు పార్టీలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఏఐసీసీ సెక్రటరీ చల్లా వంశీ చందర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, కో-ఆర్డినేటర్ కొప్పుల రాజు, బెల్లయ్యనాయక్ పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

ఊర్కొండ, ఫిబ్రవరి 14 : తనకు న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగను శుక్రవారం హైదరాబాద్‌లో మహిళ కలిశారు. మండలంలోని జగబోయిన్‌పల్లికి చెందిన వెలుగొండ కవిత భర్త కృష్ణారెడ్డి, గత కొన్ని రోజులుగా గ్రామంలోని రచ్చబండ దగ్గర 16 రోజులుగా న్యాయం చేయాలని దీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన పొలాన్ని అక్రమంగా మాదాయపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య మాదిగకు పట్టా మార్పిడి చేయించిన వ్యక్తులైన కళావతమ్మా సుధాకర్‌రెడ్డి, ఆయిల్ శ్రీనువాసులు గౌడ్ తనను బెదిరించి రూ.12లక్షలు తీసుకున్నారు. డబ్బులను అడగగా 16 రోజులుగా దీక్ష చేస్తున్నా అధికారులు గాని ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. స్పందించి న్యాయం చేయాలని మందకృష్ణ మాదిగ వేడుకున్నారు. వెంటనే వారు స్పందించి న్యాయం చేస్తామని తెలిపారు.

ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 14: మండలంలోని కుడికిల్ల రైతు వేదికలో శుక్రవారం ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మామిడి పూత, పిందె దశలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. అనంతరం మామిడి తోట క్షేత్ర సందర్శన చేశారు. కార్యక్రమంలో కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఆదిశంకర్, డివిజన్ హర్టికల్చర్ ఆఫీసర్ ఎం.లక్ష్మణ్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, శివ, ఆయిల్‌పాం క్లస్టర్ ఆఫీసర్ చంద్రశేఖర్, రాము పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

చారకొండ బైపాస్ బాధితులకు న్యాయం చేయాలి

- బాధితులతో కలిసి ప్రజాభవన్ ముట్టడిస్తాం
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

దీక్షలో సంఘీభావంగా మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

చారకొండ, ఫిబ్రవరి 14 : కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి (167) విస్తరణలో భాగంగా చారకొండ- మర్రిపల్లి వరకు నిర్మాణం చేపడుతున్న బైపాస్‌లో పేదలకు చెందిన ఇండ్లు కోల్పోవడంతో బాధితులు తలదాచుకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, న్యాయం చేసి ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బాధితులు చేపట్టిన నిరాహార దీక్షలు నాల్గోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి బైపాస్‌లో బాధితులకు పరిహారం అరకొర ఇచ్చి ఇండ్లను కూల్చేసి రోడ్డు పాలు చేశారన్నారు. గత పది రోజులుగా తమకు న్యాయం చేయాలని వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నా పాలకులు, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఇండ్లను కూల్చిన అధికారులు కనీసం బాధితులు గోసపడుతున్నా ప్రత్యామ్నాయం చూపలేదన్నారు. 2013 భూసేకరణ చట్టం ద్వారా పునరావాసం కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అధికారులు, పోలీసులు ఆధ్వర్యంలో బాధితులను భయభ్రాంతులకు గురిచేసి ఇండ్లను నేలమట్టం చేశారని ధ్వజ మెత్తారు. ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో బాధితులతో కలిసి ప్రజాభవన్ ముట్టడి చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యుడు ఆంజనేయులు, సీపీఎం, సీపీఐ జిల్లానేతలు బాలస్వామి, శ్రీనివాసులు, మొగిళ్ల శ్రీను, బాధితులు కిరణ్, అనిల్, విజయ, అలివేలు, శిరీష, అశోక్‌రెడ్డి, చిట్టెమ్మ, లాలమ్మ, బాలనారి, వెంకటమ్మ, సుమతమ్మ, కవిత, విష్ణు, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో భయంవద్దు

అచ్చంపేటలో సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎం

- అదనపు కలెక్టర్ దేవసహాయం

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 14 : పరీక్షల సమయంలో భయంతో కాకుండా ఏకాగ్రతతో చదివితే పరీక్షలను సులభంగా రాయవచ్చని అదనపు కలెక్టర్ దేవసహాయం విద్యార్థులకు సూచించారు. జిల్లా సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో సుఖజీవన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాల పదోతరగతి విద్యార్థులకు పరీక్షలపై నిర్వహించిన ప్రేరణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడు తూ.. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికావొద్దని ఉపాధ్యాయులు బోధించిన ప్రతిఅంశాన్ని శ్రద్ధగా అర్థం చేసుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. సైకాలజిస్టు లక్ష్మణ్ అత్యధిక మార్కులు సాధించడానికి పాటించాల్సిన మెళకువలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి ఖాజా నాజీంఅలీ అప్సర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రావణ్‌కుమార్, సహాయ అధికారులు శ్రీరామ్, శ్రీకర్‌రెడ్డి, పాండునాయక్, ఆయా సంక్షేమ శాఖల హాస్టల్ వార్డెన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 14 : మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి తెలుగు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఆవంచ పాఠశాలకు చెందిన వెంకటేశ్, లావణ్య, పుష్పలత అనే విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు. పోతిరెడ్డిపల్లికి చెందిన శ్రీజకు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. వీరిని ఎంఈవో అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రసన్నకుమారి, నటరాజ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బడీడు పిల్లలను బడికి పంపించాలి

లింగాల, ఫిబ్రవరి 14 : బడీడు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ లక్ష్మణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ సహకారంతో కోనేరు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి బక్కన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభను చాటాలి

అచ్చంపేట రూరల్, ఫిబ్రవరి 14 : పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభను చాటాలని నడింపల్లి ఉన్నత పాఠశాల జీహెచ్ఎం అర్జునయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఐనోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ సబ్జెక్టుల్లో విషయ నిపుణులచేత పదోతరగతి అంతర్గత మార్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎం బాలస్వామితో పాటు ఉపాధ్యాయులతో మాట్లాడారు. కార్యక్రమంలో రాములు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పుల్వామా వీరజవాన్లకు ఘన నివాళి..

కొల్లాపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ సైనికులు

ఊర్కొండ, ఫిబ్రవరి 14 : పుల్వామాలో అమరులైన వీరజవాన్లకు నివాళి అర్పిస్తూ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. మండలకేంద్రంలోని వెంకట బలరామయ్య సెంట్రల్ స్కూల్ విద్యార్థులు సుమారు 400 మందితో శుక్రవారం అమరులైన 40 మంది వీరజవాన్లు స్మారకార్థం ఆరేండ్లు గడిచిపోగా వారి సేవలను స్మరించుకుంటూ మండల కేంద్రంలో సుమారు 400పైగా విద్యార్థులతో భారీ ర్యాలీగా వెళ్తూ జైజవాన్ అమరహే వీరజవాన్ అమరహే అంటూ నినాదాలు వీధులగూండా భారీర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని రాజకీయ నాయకులు విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

దేశ రక్షణ కోసం సేవ చేయాలి

కొల్లాపూర్, ఫిబ్రవరి 14: దేశ రక్షణ కోసం యువత సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలని మాజీ సైనికులు ప్రసాద్ నాయుడు, రమేశ్ అన్నారు. పూల్వామలో ఉగ్రవాద దాడిలో అమరులైన సైనికులకు శుక్రవారం పట్టణంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవ కోసం తమ అవసరం ఉందంటే మళ్లీ సైన్యంలో చేరి దేశ సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సైనికులు బాలస్వామి, నజీర్ బాష, బాలరాజు, ఖాజా తదితరులు ఉన్నారు.

ఊర్కొండలో భారీర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

చారకొండ, ఫిబ్రవరి 14 : వాహనదారులు ట్రాఫిక్ విరుద్ధంగా వాహనాలు నడపవొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై శంషొద్దీన్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా ఇన్స్‌రెన్స్, ఆర్సీ, లైసెన్సు తదితర పత్రాలు ఉండాలని చెప్పారు. మద్యంతాగి వాహనాలు నడపడంవల్లే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, చట్టప్రకారం నేరమని చెప్పారు. ఆటోల్లో పరిమితికి మించి కూలీలను తరలించొద్దన్నారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కులాంతర వివాహాలకు చట్టం చేయాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 14 : కులాంతర వివాహాలకు ప్రత్యేక రక్షణకు అసెంబ్లీ తీర్మాణం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి శివవర్మ డిమాండ్ చేశారు. జిల్లా సీఐటీయూ కార్యాలయంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కులాంతర వివాహాతుల ఆత్మీయ అభినందన సభలో నిర్వహించిన కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివవర్మ మాట్లాడుతూ.. ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేకరక్షణ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాజస్థాన్ అసెంబ్